**హజ్ కమిటి ఆఫ్ ఇండియా మరియు దాని రాష్ట్ర/కేంద్ర పాలిత ప్రాంతాల యూనిట్ల పనిని సమీక్షించనున్న ఉన్నతాధికార కమిటీ (హెచ్‌పిసి)**

హజ్ కమిటి ఆఫ్ ఇండియా మరియు దాని రాష్ట్ర/కేంద్ర పాలిత ప్రాంతాల యూనిట్ల పనిని సమీక్షించుటకు మరియు వారి సలహాలను మరియు సమస్యలను విచారించి వారి పనితనాన్ని సుప్రీం కోర్ట్ ఒక పిఐఎల్ ను విచారించి ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా మెరుగుపరిచేందుకు ఒక ఉన్నతాధికార కమిటీని భారత ప్రభుత్వం నియమించింది.

2. నలుగురు సభ్యులతో కూడిన ఈ హెచ్‌పిసి కు ఒరిస్సా హై కోర్ట్ మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ (రి) బిలాల్ నజకీ నేతృత్వం వహించగ, సౌదీ అరేబియా కు పూర్వ భారత రాయబారి, అంబాసిడర్ ఇష్రత్ అజీజ్, రాంపుర్ హౌస్ కు చెందిన బెగుమ్ నూర్ బనో మరియు బాంబె మార్కంటైల్ కోపరటివ్ బాంక్ డైరెక్టర్ శ్రీ మె:మూద్ ఉర్ రహ్మాన్ సభ్యులు. విదేశీ శాఖ ఈ కమిటీ నిర్వహణ చేయనున్నది.

3. (1) హజ్ కమిటి ఆఫ్ ఇండియా మరియు దాని రాష్ట్ర/కేంద్ర పాలిత ప్రాంతాల యూనిట్ల పనితీరుని సమీక్షించుట మరియు (2) వారి సలహాలను మరియు సమస్యలను విచారించి వారి పనితనాన్ని మెరుగుపరచడం హెచ్‌పిసి యొక్క విధులు. హెచ్‌పిసి తన పనిని నిర్వహించి పది నెలలలో తన నివేదికను సమర్పిస్తుంది.

4. విదేశ మంత్రి శ్రీ సల్మాన్ ఖుర్షీద్ అక్టోబర్ 9, 2013 న హెచ్‌పిసి సభ్యులను కలిసి వారికి భారత ప్రభుత్వం ఈ కమిటీ కి అప్పగించిన పనికి ఉన్న ప్రాముఖ్యతను వివరించారు. ఆ తరువాత హెచ్‌పిసి సభ్యులు విదేశీ శాఖ అధికారులను మరియు హెచ్‌పిసి ఛైర్మన్ ను కలిసి హెచ్‌పిసి కార్యాచరణ ప్రణాళిక ను మరియు హెచ్‌పిసి యొక్క విధులను త్వరగా పూర్తి చేయుటకు తగిన మార్గములను చర్చించారు.

5. హజ్ యాత్రను మరింత సమర్ధవంతముగా మరియు సులభతరముగా చేయుటకు వీలుగా హజ్ కమిటి ఆఫ్ ఇండియా మరియు దాని రాష్ట్ర/కేంద్ర పాలిత ప్రాంతాల యూనిట్ల పనితీరుని మెరుగుపరిచేందుకు హెచ్‌పిసి దేశ ప్రజల నుంచి కూడా వారి సలహాలు మరియు ఉపాయాలను కోరుతుంది. ప్రజలు తమ సలహాలు మరియు ఉపాయాలను ఈమైల్ ద్వారా dirgulf@mea.gov.in లేక dirhaj@mea.gov.in కు పంపగలరు.

న్యూ ఢిల్లీ
అక్టోబర్ 10, 2013